


2 లో

ఎమ్మెల్యే కందుల కు ఆపరేషన్ - పరామర్శించిన మంత్రి నారాయణ

RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844

జులై : 10 బుధవారం సంపుటి : 28 సంచిక : 165

# నియోజకవర్గ అభివృద్ధికి సహకరించండి



## - ఆర్థిక మంత్రిని కోరిన ఎరిక్షన్ బాబు

అగ్ని న్యూస్, యర్రగొండపాలెం: అభివృద్ధికి ఆమడదూరంలో ఉన్న యర్రగొండపాలెం నియోజకవర్గ అభివృద్ధికి ఎక్కువ నిధులు విడుదల చేయాలని నియోజకవర్గ తెదేపా ఇంచార్జి గూడూరు ఎరిక్షన్ బాబు ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ను కోరారు.అమరావతి సచివాలయంలో రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ను యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్,ఉమ్మడి ప్రకాశం జిల్లా టీడీపీ ఎమ్మెల్యేలు, నేతలు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా మంత్రి కేశవ్ కు యర్రగొండపాలెం నియోజకవర్గం అభివృద్ధికి ఆమడ దూరంలో ఉందని, వైసీపీ ప్రభుత్వంలో ఉన్ననాయకులు నియోజకవర్గాన్ని పట్టించుకోలేదని, యర్రగొండపాలెం నియోజకవర్గాన్ని టీడీపీ ప్రభుత్వంలో అభివృద్ధి చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అందుకోసం యర్రగొండపాలెం నియోజకవర్గం అబివృద్ధి కొరకు ఎక్కువ నిధులు విడుదల చేసి ఆదుకోవాలని కోరారు.ఎరిక్షన్ బాబు వినతి కి, మంత్రి కేశవ్ సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి ప్రకాశం జిల్లా టీడీపీ ఎమ్మెల్యేలు, నేతలు పాల్గొన్నారు.

## చిన్న దోర్నాల లో
# 20 రోజుల నుంచి నీటికి కటకట...?

### - చోద్యం చూస్తున్న పంచాయతీ సెక్రెటరీ..!



అగ్ని న్యూస్,దోర్నాల: మండలంలోని చిన్న దోర్నాల గ్రామంలో చుక్క నీళ్లు లేక కుళాయిలు వెక్కిరిస్తున్నాయి. గ్రామంలో ఎక్కడ చూసిన ఇదే పరిస్థితి. నీటి కొరత దాహానికి, వినియోగానికి కటకట అన్న పరిస్థితి తలెత్తుతోంది.కనీసం తాగు నీరు అవసరాలకు కూడా నీరు లేకపోవడంతో ప్రజల దాహార్తి, నీటి అవసరాలు తీరని దుస్థితి నెలకొంది.ఈ నేపథ్యంలో గ్రామస్తులు నానా అవస్థలు ఎదుర్కొంటున్న పరిస్థితి కనిపిస్తోంది. విషయానికొస్తే దోర్నాల మండలం చిన్న దోర్నాల గ్రామంలో గత 20 రోజులుగా తాగునీటి సమస్య తీవ్రమైంది. ప్రజలకు నీటిని సరఫరా చేయాల్సిన ప్రజా ప్రతినిధులు, అధికారులు నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నారు. దీంతో నీటి కోసం వెళ్లిన ప్రజలను కొళాయిలు వెక్కిరిస్తున్నాయి. 2 లో

### విత్తన దుకాణాలలో ఆకస్మిక తనిఖీలు చేసిన
# విజిలెన్స్ అధికారులు



అగ్ని న్యూస్,మార్కాపురం: విత్తన, పురుగు మందుల కేంద్ర దుకాణాల యజమానులు ఎప్పటికప్పుడు వారి వద్ద ఉన్న ఎరువులు, విత్తనాల,వివరాల స్టాక్ బోర్డ్ నిర్వహణ సక్రమంగా ఉండాలని ఉప వ్యవసాయ సంచాలకులు కమిషనరేట్ జీ. లక్ష్మణ్ కుమార్, తిరుపతి విజిలెన్స్ సీ.ఐ చంద్రశేఖర్ లు తెలిపారు. పట్టణంలోని విత్తన దుకాణాలలో వారు మంగళవారం 2 లో

## ఎమ్మెల్యే కందుల కు ఆపరేషన్ - పరామర్శించిన మంత్రి నారాయణ

**మొదటి పేజీ తరువాయి**

అగ్ని న్యూస్,హైదరాబాద్ : నగరంలోని యశోద హాస్పిటల్ లో మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి కాలికి శస్త్ర చికిత్స చేయించుకున్నారు. విషయం తెలుసుకున్న రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి పొంగూరు నారాయణ,మంగళవారం హాస్పిటల్ కి వెళ్లి ఎమ్మెల్యే కందుల ను పరామర్శించారు.ఎన్నికలకు ముందు జరిగిన రోడ్డు ప్రమాదం లో కందుల నారాయణరెడ్డి కి తీవ్ర గాయాలయ్యాయి. అప్పట్లో ఇదే యశోధ లో చికిత్స చేయించుకున్నారు. కాలి ఆపరేషన్ అప్పట్లో కుదరక పోవడం తో ఎన్నికల అనంతరం ఇప్పుడు ఆపరేషన్ చేయించుకున్నారు.

## చిన్న దోర్నాల లో 20 రోజుల నుంచి నీటికి కటకట...?

**మొదటి పేజీ తరువాయి**

తాగునీటి కోసం గ్రామస్తులు పడరాని పాట్లు పడాల్సి వస్తోంది. విషయాన్ని పంచాయతీ సెక్రెటరీ కి తెలియజేసిన ఆమె నుంచి ఎటువంటి స్పందన రాకపోవడంతో కోపోద్రిక్తులైన గ్రామస్తులు మంగళవారం సచివాలయాన్ని బిందెలతో ముట్టడించారు.పంచాయతీ కార్యదర్శి కార్యాలయంలో అందుబాటులో లేకపోవడంతో ఫోన్ ద్వారా సంప్రదించి సమస్య తెలియజేశారు.అనంతరం అందుబాటులో ఉన్న డిజిటల్ అసిస్టెంట్ కు వినతి పత్రం అందజేశారు.వెంటనే నీటి సమస్య పరిష్కరించాలని గ్రామస్తులు వేడుకుంటున్నారు.

## విత్తన దుకాణాలలో ఆకస్మిక తనిఖీలు చేసిన విజిలెన్స్ అధికారులు

**మొదటి పేజీ తరువాయి**

ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఆయా దుకాణ యజమానులు జిల్లా పరిధిలో విత్తనాల అమ్మకాలు జరిపే విధంగా లైసెన్సు ను కలిగి ఉన్నారని, కానీ కొంత మేర విత్తనాల అమ్మకాలను ఇతర జిల్లాలకు అమ్మడం జరిగిందని గమనించారు. కావున వారికి తదుపరి ఉత్తర్వులు వచ్చేంత వరకు విత్తనాల అమ్మకాలను నిలుపుదల చేయడం జరిగిందని వారు తెలిపారు. ప్రభుత్వ అనుమతి కలిగిన నాణ్యమైన విత్తనాలను, ఎరువులను రైతులకు అమ్మాలని, అమ్మకపు వివరాలను రికార్డ్ నందు పొందుపరిచి, ఆ రైతులకు రసీదులు ఇవ్వాలని ఆయన తెలియజేశారు. అలా లేని యెడల వారిపై శాఖా పరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ తనిఖీల్లో ఒంగోలు టెక్నికల్ ఏ.ఓ శ్రీనివాస నాయక్, మార్కాపురం తర్లుపాడు ఏ.ఓ లు దేవిరెడ్డి శ్రీనివాసులు, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాలలో బోరు ఏర్పాటు చేయించిన ఎమ్మెల్యే ముత్తుముల





అగ్ని న్యూస్, కంభం: కంభం పట్టణంలోని స్థానిక కస్తూరిబా గాంధీ (గురుకుల పాఠశాలలో) సోమవారం బోరు ఏర్పాటు చేశారు. గిద్దలూరు ఎమ్మెల్యే అశోక్ రెడ్డి ఆదివారం తనిఖీ చేసిన సమయంలో బడిలో మంచినీటికి ఇబ్బందులు పడుతున్నామని సమస్యను పరిష్కరించాలని విద్యార్థులు ఎమ్మెల్యేకు విన్నవించారు. దీంతో ఎమ్మెల్యే ముత్తుముల, కలెక్టర్ తో ఫోన్లో మాట్లాడి బోరు మంజూరు చేయించారు. జడ్పీటీసీ కొత్తపల్లి జ్యోతి ఆధ్వర్యంలో బోరు వేయించారు. ఈ కార్యక్రమంలో కంభం జడ్పిటిసి కొత్తపల్లి జ్యోతి, మండల టిడిపి అధ్యక్షులు తోట వెంకట శ్రీనివాసరావు, కొత్తపల్లి శ్రీనివాసులు, రాయపాడు మాజీ సర్పంచ్ మద్దుకూరు కోటయ్య, కందులాపురం గోపి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఏబీవీపీ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా శోభాయాత్ర







అగ్ని న్యూస్,ఒంగోలు: జాతీయ విద్యార్థి దినోత్సవం సందర్భంగా ఒంగోలు నగరంలో ఏబీవీపీ నాయకులు శోభాయాత్ర నిర్వహించారు.అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) ఆవిర్భవించి 75 సంవత్సరాలు పూర్తి చేసుకుని 76 వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా ఒంగోలు నగరంలోని ఎకెవికె కళాశాల నందు కళాశాల ప్రిన్సిపల్ వెంకటేశ్వర రెడ్డి చే ఏబీవీపీ జెండా ఆవిష్కరించడం జరిగింది. తదనంతరం అక్కడ నుండి బస్టాండ్ మీదుగా పివిఆర్ సెంటర్ వరకు విద్యార్థులతో శోభాయాత్ర నిర్వహించటం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ అంకిరెడ్డి మాట్లాడుతూ దేశంలోనే అతిపెద్ద జాతీయ భావాలు కలిగినటువంటి విద్యార్థి సంస్థ ఏబీవీపీ అన్నారు. విద్యార్థుల్లో జాతీయ భావాలను పెంపొందిస్తూ, విద్యార్థుల్ని దేశభక్తులు గా తయారు చేసే విధంగా కాలేజీ క్యాంపస్లో నిరంతరం పనిచేస్తుందని తెలియజేశారు. ప్రపంచంలోనే అతిపెద్ద విద్యార్థి సంస్థగా ఏబీవీపీ ఈ రోజు నిలబడిందంటే ఎంతోమంది ఏబీవీపీ కోసం పని చేసినటువంటి వారి యొక్క త్యాగాలను కొనియాడారు.అదేవిధంగా దేశాన్ని ముందుకు నడిపించేటువంటి నాయకత్వంలోనూ ఏబీవీపీ తనదైన ముద్రణ వేసుకొని ఈరోజు దేశాన్ని ముందుకు నడపగల శక్తిని కలిగిన నాయకులను దేశానికి అందించినటు వంటి ఘనత ఏబీవీపీకే దక్కిందని వారు కొనియాడారు. దేశం కోసం జీవించాలి దేశం కోసం మరణించాలి అనేటు వంటి నినాదాన్ని ప్రతి విద్యార్థిలో, ప్రతి యువకుడిలో నింపే విధంగా పనిచేస్తుందని వారు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సుదర్శన్, రామకోటి రెడ్డి, గురునాథ్,అయ్యప్ప,ఆదిల్,మస్తాన్, సామ్యూల్, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదకరంగా మారిన విద్యుత్ స్తంభం



### - పట్టించుకోని అధికారులు

అగ్ని న్యూస్,అర్ధవీడు:మండలంలోని పాపినేనిపల్లి గ్రామంలోని రామాలయం వద్ద ఓ విద్యుత్ స్తంభం ప్రమాదకరంగామారింది. ఎప్పుడు విద్యుత్ స్తంభం కూలి పక్కనే ఉన్న ఇంటిపై లేదా ప్రజలపై పడిపోతుందో అని స్థానిక ప్రజలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు ఇప్పటికే పలుమార్లు సంబంధిత అధికారులకు తెలిపినా పట్టించుకోవటం లేదని స్థానిక ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తక్షణమే సంబంధిత అధికారులు పట్టించుకుని కూలిపోతున్న విద్యుత్ స్తంభం స్థానంలో మరో స్తంభం ఏర్పాటు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## శ్రీశైలానికి పాదయాత్ర చేపట్టిన జనసేన ఎమ్మెల్యే శ్రీధర్



అగ్ని న్యూస్,దోర్నాల: రైల్వే కోడూరు జనసేన ఎమ్మెల్యే మంగళవారం దోర్నాల అయ్యప్ప స్వామి దేవస్థానము నందు ప్రత్యేక పూజలు నిర్వహించుకొని శ్రీశైల మహా క్షేత్రమునకు పాదయాత్రగా బయలు దేరారు. ఎన్డీఏ కూటమి విజయకేతనం ఎగర వేయడంతో శ్రీశైల మల్లికార్జున స్వామి మొక్కులో భాగంగా ఈ పాదయాత్ర నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే అరవ శ్రీధర్ తెలిపారు. ఈ సందర్భముగా దోర్నాల తెలుగుదేశం, జనసేన పార్టీ నాయకులు ఆయనకు సంఘీభావం ప్రకటించి ఆయనతో జనసేన నాయకులు పాదయాత్ర కొనసాగించడం జరిగింది. ఈ పాదయాత్రలో జనసేన మండల కన్వీనర్ కేతి వెంకట మురళి, మల్లికార్జున,కమ్మ వెంకటేశ్వర్లు (పెద్ద పండు), ఆంజనేయులు అరవ శ్రీధర్ మిత్రబృందం తదితర నాయకులు ఈ పాదయాత్రలో పాల్గొన్నారు.

## డిప్యూటీ సిఎం పీఎ ను కలిసిన గౌతం రాజు







అగ్ని న్యూస్, యర్రగొండపాలెం: నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి డాక్టర్ పాకనాటి గౌతమ్ రాజ్ ఆధ్వర్యంలో మంగళ వారం డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ వ్యక్తిగత సహాయకులు ఎం ఎల్ సి హరిప్రసాద్ ను మంగళగిరి పార్టీ కార్యాలయంలో పాత అన్నసముద్రం సర్పంచ్ పాతకోటి వెంకట సుబ్బారావు, కొసన ప్రసాద్, భీమిశెట్టి సత్యం పుష్పగుచ్చం అందించి , దుశాలువతో సత్కరించారు.

**ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :**

## రాచర్ల ఎస్సైగా ఇమ్మానియేల్



అగ్ని న్యూస్,రాచర్ల: రాచర్ల ఎస్సైగా పందిటి ఇమ్మానియేల్ బాధ్యతలు చేపట్టారు. జిల్లా ఎస్పీ సుమిత్ సునీల్ ఆదేశాల మేరకు మార్కాపురం డిఎస్పి ఎం బాలసుందర్రావు ఆయనను రాచర్ల ఇంచార్జ్ ఎస్సైగా నియమించారు. ఈ మేరకు మంగళవారం ఇమ్మానియేల్ ఎస్సైగా బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేస్తున్న పి సుబ్రహ్మణ్యం, ఆయన సొంత జిల్లా తిరుపతికి బదిలీ అయినట్లు పోలీసు వర్గాలు తెలిపాయి.



## ఆర్ అండ్ బి ఉద్యోగుల డివిజన్ ప్రెసిడెంట్ గా వెంకట సుబ్బయ్య ఏకగ్రీవంగా ఎన్నిక

అగ్ని న్యూస్,మార్కాపురం: పట్టణంలో ఏపీ ఇరిగేషన్, ఆర్ అండ్ బి, పి హెచ్, పీ.ఆర్, ఎన్ ఎస్ జె సి అసోసియేషన్ ఆధ్వర్యంలో మార్కాపురం డివిజన్ కార్యవర్గ సమావేశం మార్కాపురం పట్టణంలోని ఎన్జీవో హోం లో ఆదివారం ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర ప్రెసిడెంట్ కె. కళాందర్, అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎన్.నాగరాజు,వైస్ ప్రెసిడెంట్ ఏ.ధర్మారావు ఆధ్వర్యంలో ఈ సమావేశాన్ని నిర్వహించారు. ఆర్ అండ్ బి డిపార్ట్మెంట్ తరుపున మార్కాపురం డివిజన్స్థాయి ఎన్నికను చేపట్టారు. ఈ ఎన్నిక లో ఆర్ అండ్ బి డిపార్ట్మెంట్ ప్రెసిడెంట్ గా ఎం వెంకట సుబ్బయ్య ఏకగ్రీవంగా ఎన్నికైనట్టు రాష్ట్ర అధ్యక్షులు తెలిపారు. అనంతరం వారికి నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఏకగ్రీవంగా ఎన్నికైన ఎం వెంకటసుబ్బయ్య ను ఎర్రగొండపాలెం నియోజకవర్గ బీసీ సంక్షేమ సంఘం అభినందించింది. ఉన్నత శిఖరాలకు ఎదగాలని శ్రీశైల మల్లికార్జున స్వామి భ్రమరాంబ దేవి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు వారు ఆకాంక్షించారు.

## మంత్రి లోకేష్ ను కలిసిన యంపి లు



అగ్ని న్యూస్, అమరావతి: మంగళవారం ఉండవల్లి లోని ముఖ్యమంత్రి నివాసంలో ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి నారా లోకేష్ ను ఒంగోలు, నరసరావుపేట ఎంపీలు మాగుంట శ్రీనివాసులు రెడ్డి, లావు కృష్ణదేవరాయలు, మాగుంట రాఘవరెడ్డి లు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయా పార్లమెంటు నియోజకవర్గాల పరిధిలో ఉన్న సమస్యలను ప్రస్తావించారు.

# సాయినాథుడు సాక్షాత్తు దత్తాత్రేయ అంశ

## - షిర్డి సాయిబాబా ఆలయంలో కొనసాగుతున్న సప్తాహ ప్రవచనము






అగ్ని న్యూస్,మార్కాపురం: గురుపౌర్ణమి వేడుకల సందర్భము గా నెహ్రూ బజార్ లోని షిర్డి సాయిబాబా ఆలయం నందు సప్తాహ ప్రవచనములు కొనసాగుతున్నాయి మంగళవారం బ్రహ్మశ్రీ కాశా వర్జుల రాజేంద్ర ప్రసాద్ (హైదరాబాద్) అవతార స్వరూపాన్ని వివరించారు. సాయినాథుడు సాక్షాత్తు దత్తాత్రేయ అంశ అని, అందుకే వారు భక్తులకు శ్రీరామునిగా, కృష్ణునిగా, దత్తాత్రేయుని గా, గణపతిగా, హనుమంతుని గా, శివునిగా దర్శనం ఇచ్చారని బాబా భక్తులు అందరు బాబా ను దత్త స్వరూపం గా భావించి కొలుస్తున్నారని తెలిపారు. మందిరం ప్రెసిడెంట్ పేరం సత్యనారాయణ, కోశాధికారి నాగరాజు ,వైస్ ప్రెసిడెంట్ రామదుగు గోపి, జాయింట్ కార్యదర్శి చల్లా పవన్ ,కరీం, కమిటీ సభ్యులు గోపిశెట్టి కొండయ్య, రామారావు, వేముల పిచ్చిరావు, రమణ రెడ్డి, సురే నాగేశ్వర రావు, విజయ్ మహిళా కమిటీ సభ్యులు యూత్ సభ్యులు భక్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రవచన కర్తను ఘనంగా సత్కరించారు. ఆ తదుపరి ప్రసాద వినియోగం చేశారు.

# రూ.5,40,000 కోట్లతో రుణ ప్రణాళిక

## - మౌళిక సదుపాయాలకు రూ.32,600 కోట్లు




అగ్ని న్యూస్,అమరావతి: సిఎం చంద్రబాబు నాయుడు  అధ్యక్షతన మంగళవారం సచివాలయంలో 227వ స్టేట్ లెవల్ బ్యాంకర్స్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో 2024-25 ఆర్థిక సంవత్సరానికి గాను  రూ.5,40,000 కోట్లతో రుణ ప్రణాళిక విడుదల చేశారు. డైరీ, పౌల్ట్రీ, ఫిషరీస్, వ్యవసాయ యాంత్రీకరణ, వ్యవసాయ రంగంలో మౌళిక సదుపాయాలకు రూ.32,600 కోట్లతో రుణ ప్రణాళిక ప్రకటించారు. 5 ప్రధాన అంశాలపై మెరుగైన ఫలితాలు సాధించేందుకు రాష్ట్ర ప్రభుత్వం, బ్యాంకర్లతో సబ్ కమిటీ ఏర్పాటుకు నిర్ణయం తీసుకున్నారు. ఈ సమావేశంలో ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, వ్యవసాయ శాఖా మంత్రి అచ్చెన్నాయుడు, యూనియన్ బ్యాంక్ ఈడీ సంజయ్ రుద్ర, ఎస్.ఎల్.బీ.సీ కన్వీనర్ సీవిఎన్ భాస్కర్ రావు, ఇతర బ్యాంకు అధికారులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఆ అవకాశాలు ఎవరికి దక్కేనో ? - పెరుగుతున్న ఆశావహులు



అగ్ని న్యూస్,అమరావతి: ఐదేళ్ల తర్వాత ఏపీలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చింది. దీంతో ఆ పార్టీ నేతలంతా ఇప్పుడు సంబరాలు జరుపుకుంటున్నారు. ఇక మంగళగిరి లోని పార్టీ కేంద్ర కార్యాలయం కూడా  ఇప్పుడు నేతలు, కార్యకర్తలతో సందడిగా మారింది. వాస్తవానికి పార్టీ ఓడిన తర్వాత దాదాపు ఏడాదిన్నర పాటు చాలామంది నేతలు కార్యాలయం వైపు రావడానికి కూడా భయపడ్డారు. జగన్ సర్కార్ కక్ష సాధింపు తో వ్యవహరించడంతో పాటు అక్రమ కేసులు, దాడులకు తెగబడటంతో బయటకి వచ్చేందుకు కూడా ధైర్యం చేయలేదు. అయితే ఒంగోలు మహానాడు తర్వాత నేతలంతా వైసీపీ సర్కార్‌కు ఎదురు తిరిగారు. నిత్యం ప్రజల్లోనే గడిపారు. పార్టీ గెలుపులో తమ వంతు పాత్ర పోషించారు. ఇప్పుడు ఓడితే...మనకు భవిష్యత్తు లేదు అన్నట్లుగా కష్టపడ్డారు అనుకున్నది సాధించారు.పార్టీ కోసం కష్టపడిన నేతలంతా ఇప్పుడు మంగళగిరి లోని పార్టీ కేంద్ర కార్యాలయంలో పడిగాపులు కాస్తున్నారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత... పదవులు వస్తాయని గంపెడాశ పెట్టుకున్నారు. కొందరు నామినేటెడ్ పదవుల కోసం... మరి కొందరు పార్టీ పదవుల కోసం ఇప్పటికే దరఖాస్తులు చేసుకున్నారు కూడా. ఇందుకోసం కొందరు నేతలు పైరవీలు కూడా చేయిస్తున్నారు. గతంలో పార్టీ పదవులు అనుభవించిన వారేమో నామినేటెడ్ పదవుల కోసం... అధికారం అనుభవించిన వారేమో... పార్టీ పదవుల కోసం ప్రయత్నం చేస్తున్నట్లు తెలుస్తోంది. తెలుగు మహిళ అధ్యక్షురాలు వంగలపూడి అనిత హోమ్ మంత్రి అయ్యారు. దీంతో ఆ పదవి కోసం మహిళా నేతలు ప్రయత్నం చేస్తున్నారు. ఇప్పటి వరకు ఎస్సీకి కేటాయించడంతో... అదే సామాజిక వర్గానికి చెందిన మాజీ మంత్రులు పీతల సుజాత, పనబాక లక్ష్మీతో పాటు ప్రతిభా భారతి కుమార్తె గ్రీష్మ కూడా ప్రయత్నిస్తున్నారు. అయితే లోకసభ ఎన్నికల్లో గ్రీష్మ తెలంగాణలో కాంగ్రెస్ అభ్యర్థి రఘువీర్ తరఫున ప్రచారం చేయడంతో... ఆ పేరును పక్కన పెట్టినట్లు తెలుస్తోంది. ఇక ఎస్సీ సెల్ అధ్యక్ష పదవి కోసం కూడా జాబితా పెద్దగానే ఉంది. రైతు సంఘం నేతగా శ్రీనివాసులు రెడ్డినే కొనసాగించనున్నట్లు తెలుస్తోంది. బీసీ సెల్ నేతగా కొల్లు రవీంద్ర స్థానంలో చోటు ఎవరికి వస్తుందనే చర్చ ప్రస్తుతం జోరుగా నడుస్తోంది. అన్ని వర్గాల ప్రజలను కలుపుకు పోయే సీనియర్ నేతకు అవకాశం దక్కే అవకాశం ఉంది. ఇక కొత్త అధ్యక్షునిగా పల్లా శ్రీనివాసరావు బాధ్యతలు చేపట్టారు. మిగిలిన పార్టీ పదవులపై ఆయన కసరత్తు చేస్తున్నారు. ఇక ఇప్పటి వరకు పార్టీ పదవుల్లో ఉన్న నేతలు... ఇప్పుడు నామినేటెడ్ పదవులు వస్తాయని భావిస్తున్నారు.జాతీయ అధికార ప్రతినిధులు పట్టాభి, జీవీ రెడ్డి, తిరునగరి జ్యోత్స్న, డ్వాక్రా, అంగన్వాడీ సాధికార కమిటీ అధ్యక్షురాలు ఆచంట సునీత, తెలుగు మహిళ రాష్ట్ర నేతలు మజ్జి పద్మావతి తో పాటు పలువురు పార్టీ నేతలు ఇప్పుడు పదవుల కోసం ప్రయత్నంచేస్తున్నారు. ఏపీ మహిళా కార్పొరేషన్ ఛైర్మన్, మహిళా సహకార ఆర్థిక కార్పొరేషన్, పర్యాటక శాఖ కార్పొరేషన్ఏపీఐఐసీ ఛైర్మన్, సోషల్ వెల్ఫేర్ బోర్డు, ఫిలిం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ పదవుల కోసం నేతలు ప్రయత్నం చేస్తున్నారు. నేతల పనితీరుపై ఇప్పటికే అంతర్గత సర్వే నిర్వహిస్తున్నట్లు తెలుస్తోంది. వివిధ శాఖలు, కార్పొరేషన్లలో ఉన్న నామినేటెడ్ పోస్టు వివరాలు ఈ నెల 8 లోపు ఇవ్వాలని అన్ని శాఖలను జీఏడీ ఆదేశించింది. మరి అధినేత చల్లని చూపు ఎవరి మీద ఉందో తెలియాలంటే...  మరో వారం రోజులు ఆగాల్సిందే.

## చివరిగా ఒక్క మాట..

వైయస్సార్ కాంగ్రెసు పార్టీ, నామినేటెడ్ పదవుల పంపకంలో చూపించినంత ఉత్సాహం,టీడీపీ లో లేదని క్రియాశీలక టీడీపీ నాయకులు ఆవేదన చెందుతున్నారు.చివరి వరకు నాన్చకుండా పదవుల పంపకంలో ఆసక్తి చూపించాలనే వాదనలు వినిపిస్తున్నాయి.ఇది గమనించదగిన వాస్తవం...!

అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

# ఈనెల 16న కేబినెట్ సమావేశం



9 July 2024 1:13 PM

అగ్ని న్యూస్,అమరావతి : ఈ నెల 16వ తేదీన ఆంధ్రప్రదేశ్ కేబినెట్ సమావేశం జరగనుంది. ఉదయం 11 గంటలకు సెక్రటరియేట్ లోని ఫస్ట్ బ్లాక్‌లో రాష్ట్ర మంత్రివర్గం భేటీ కానుంది. ప్రభుత్వం అమలు చేసే పథకాలు, ఎన్నికల హామీలు, రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై కూడా భేటీలో చర్చించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. కేబినెట్ సమావేశంలో చర్చించే అంశాలను ఈ నెల 11న సాయంత్రం 4 గంటల లోపు శాఖలవారీగా అందజేయాలని అధికారులను ఆదేశించింది ప్రభుత్వం. ఈ సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సహా ఇతర మంత్రులు పాల్గొననున్నారు.



# 10 సంవత్సరాల నుండి సాధ్యం కాని పని నేడు సాధ్యమైంది

అగ్ని న్యూస్,పొదిలి: నగర పంచాయతీలోని ఫుల్లర్ పేట లో ఓ ప్రాంతానికి పది సంవత్సరాలనుండి కేవలం స్థంబాలు ఉన్నాయ్ కానీ విద్యుత్ లైన్ లేదు. ఎన్నికల ప్రచారం సందర్భంగా వచ్చిన మార్కాపురం నియోజకవర్గం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి కి స్థానికులు విషయం తెలిపారు.గెలిచిన వెంటనే పని చేస్తా అని కందుల నారాయణరెడ్డి హామీ ఇచ్చారు. ఇచ్చిన హామీ మేరకు పొదిలి మండలం టీడీపీఅధ్యక్షులు మీగడ ఓబులరెడ్డి, పట్టణ అధ్యక్షులు ముల్లా ఖుద్దూస్ లకు ఫుల్లర్ పేట లో ఉన్న సమస్య వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. వెంటనే మీగడ ఓబులరెడ్డి ముల్లా ఖుద్దూస్ కలసి విద్యుత్ శాఖ వారిని సంప్రదించి పదేళ్లుగా లేని విద్యుత్ లైన్ దగ్గరుండి వేయించారు. ఈ సందర్భంగా స్థానికులు శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి కి, మీగడ ఓబులరెడ్డి, ముల్లా ఖుద్దూస్ లకు హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా మీగడ ఓబురెడ్డి, ముల్లా ఖుద్దూస్ మాట్లాడుతూ ఇంత చిన్న పని పదేళ్లుగా పరిష్కారం కాకపోవడం శోచనీయమని అన్నారు.అంతే కాకుండా ప్రజలకు ఏ సమస్య ఉన్నా కూడ తమ నాయకుడు, ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి దృష్టికి తీసుకెళ్లి, పరిష్కారం దిశగా కృషి చేస్తామని తెలిపారు.



## కె యస్ పల్లె డాక్టర్లను సత్కరించిన ఉయ్యాలవాడ ఫౌండేషన్ సభ్యులు



అగ్ని న్యూస్,గిద్దలూరు: మండలంలోని కృష్ణంశెట్టి పల్లె ప్రభుత్వ వైద్యశాల నందు ప్రభుత్వ విధులు నిర్వహిస్తున్న డాక్టర్ పూనూరు శ్రీధర్ రెడ్డి డాక్టర్ షేక్ జుబేద్ డాక్టర్లను ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఆద్వర్యంలో ఉయ్యాలవాడ నరసింహారెడ్డి ఫౌండేషన్ సభ్యులు ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్ బి యస్ నారాయణరెడ్డి సంఘ సేవకులు, మాగులూరి శ్రీకాంత్ ఘనంగా సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ నిరంతరం డాక్టర్లు చేస్తున్న సేవలను గుర్తించి వారిని సత్కరించడం జరిగిందన్నారు. గతంలో కూడా కే యస్ పల్లిలో డాక్టర్లుగా ఎవరు పనిచేసిన మంచిపేరు తీసుకొచ్చేవారన్నారు. అలాగే ఆ పేరు పోకుండా కాపాడుకుంటూ వస్తున్న డాక్టర్లను సత్కరించడం అదృష్టంగా భావిస్తున్నామని బి యస్ నారాయణరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ మల్లికార్జున్ రెడ్డి సిబ్బంది పాల్గొన్నారు.

## దద్దనాల ఆంజనేయ స్వామి ఆలయం వద్ద ఫారెస్ట్ చెక్ పోస్ట్ ఏర్పాటు





అగ్ని న్యూస్,యర్రగొండపాలెం: మండలంలోని గంజి వారి పల్లి పంచాయతీ పరిధిలో గల నల్లమల అటవీ ప్రాంతంలోని దద్దనాల ఆంజనేయ స్వామి ఆలయం దద్దనాల చెంచుగూడెం వద్ద ప్రాజెక్టు టైగర్ డిప్యూటీ డైరెక్టర్ ఆదేశానుసారం ఫారెస్ట్ చెక్ పోస్ట్ ఏర్పాటు చేయడం జరిగిందని ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ తెలిపారు. ప్రతి శనివారం, మంగళవారం ఉదయం 6 గంటల నుండి మధ్యాహ్నం రెండుగంటల వరకు మాత్రమే ఈ చెక్ పోస్ట్ ద్వారా స్వామివారి దర్శనానికి అనుమతి ఉంటుందని, మిగిలిన రోజులలో అనుమతించరని, భక్తులు గమనించాలని తెలిపారు. స్వామివారి దర్శనానికి వచ్చే వాహనాలకు టూ వీలర్ 50 రూ.లు, త్రీ వీలర్ లేదా ఫోర్ వీలర్ కు 100 రూ.లు రుసుము నిర్ణయించామని ఆయన తెలిపారు.



# బీసీ వసతి గృహం లో ఏబీవీపీ వ్యవస్థాపక దినోత్సవం

**- విద్యార్థులకు పౌష్టికాహారం పంపిణీ**





అగ్ని న్యూస్,మార్కాపురం: అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) వ్యవస్థాపక దినోత్సవం పురస్కరించుకొని పట్టణంలోని బీసీ హాస్టల్ లో వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పౌష్టికాహారం గురించి వివరిస్తూ పండ్లు పంపిణీ చేశారు. బొప్పాయి, ఆపిల్, జామ ,బత్తాయి పండ్లు విద్యార్థులకు అందజేసి ఫలాలు తరచుగా తినడం వల్ల ఆరోగ్యాన్ని వృద్ధి చేసుకోవచ్చని సూచించారు.కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఏబీవీపీ పూర్వ నాయకులు, బిజెపి మార్కాపురం నియోజకవర్గ ఇన్చార్జి పివి కృష్ణారావు మాట్లాడుతూ ఏబీవీపీ విద్యారంగ సమస్యలపై పోరాటమే కాకుండా, విద్యార్థుల శారీరక, మానసిక వికాసం కోసం, ఆరోగ్యం కోసం కృషి చేస్తుందని వివరించారు. నగరకార్యదర్శి పవన్ మాట్లాడుతూ 1949 జులై 9న ఏబీవీపీ ని స్థాపించారని, విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి ఏబీవీపీ కృషి చేస్తుందని వివరించారు. కార్యక్రమంలో శశి, వెంకటేశ్వర్లు, ఆర్ఎస్ఎస్ ప్రతినిధులు అంజిరెడ్డి, చరణ్ ,హాస్టల్ వార్డెన్ బత్తుల ఏడుకొండలు పాల్గొన్నారు.

# మంత్రి నారా లోకేష్ తో దామచర్ల సత్య భేటీ



అగ్ని న్యూస్, ఒంగోలు: రాష్ట్ర ఐటి, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ను ప్రకాశం జిల్లా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దామచర్ల సత్య మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు.ఉండవల్లిలోని ఆయన నివాసంలో కలిసి జిల్లాలోని పలు సమస్యలపై మాట్లాడారు.ఈ సందర్భంగా పలు అంశాలపై దృష్టి సారించాలని వినతి పత్రం అందజేశారు.



# కిడ్నీ రాకెట్ వ్యవహారంపై హెూం మంత్రి అనిత ఆగ్రహం





## – కిడ్నీ రాకెట్ లో హస్తమున్న ఏ ఒక్కరిని విడిచిపెట్టరాదు

అగ్ని న్యూస్,విజయవాడ :లోన్ యాప్ బాధితుడు కిడ్నీ అమ్ముకున్న ఘటనతో ఏపీ కిడ్నీ రాకెట్ వ్యవహారం ఇప్పుడు కలకలం రేపింది. ఈ ఘటనపై హెూం మంత్రి వంగలపూడి అనిత దృష్టి సారించారు. ఈ కిడ్నీ రాకెట్ లో హస్తమున్న ఏ ఒక్కరిని విడిచి పెట్టరాదని, వాళ్లపై కఠిన చర్యలు తీసుకొని బాధితుడు మధుబాబు కి న్యాయం చేయాలని చెప్పారు.లోన్ యాప్ లో తీసుకున్న అప్పు చెల్లించడం కోసం మధుబాబు అనే ఆటో డ్రైవర్ కిడ్నీ దానం చేస్తే 30లక్షలు ఇస్తామంటూ ఫేస్బుక్లో చూసిన ప్రకటన తో కిడ్నీ దానం చేసాడు. అయితే బాధితుడికి లక్ష రూపాయలు ఇచ్చి మిగతా డబ్బులు ఇవ్వకుండా తిప్పుకోవడంతో మోసపోయానని గుర్తించి పోలీసులను ఆశ్రయించాడు.బాధితుడు గుంటూరు జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేయడంతో విజయవాడ కేంద్రంగా సాగుతున్న కిడ్నీ రాకెట్ గుట్టు రట్టయింది.గుంటూరుకు చెందిన 31 ఏళ్ల ఆటో డ్రైవర్ ఆర్థిక అవసరాలకు డబ్బు కోసం కిడ్నీని అమ్ముకున్నాడు. ఫేక్ డాక్యుమెంట్లు సృష్టించి విజయవాడలోని ఒక ఆసుపత్రి వైద్యులు అతని నుండి కిడ్నీ తీసుకున్నారు.ఆ తర్వాత డబ్బులు అడిగితే ఏడునెలలపాటు తిప్పించుకొని తర్వాత లక్ష రూపాయలు చేతిలో పెట్టి చేతులు దులుపుకున్నారు. లోన్ యాప్ లో తీసుకున్న అప్పు చెల్లించడం కోసం కిడ్నీ అమ్ముకున్న సదరు ఆటోడ్రైవర్ లోన్ యాప్ వారి వేధింపులు భరించలేక, తన కిడ్నీ తీసుకున్నప్పటికీ తనకు డబ్బులు ఇవ్వకపోవడంతో తనకు జరిగిన మోసానికి గుంటూరు ఎస్పీని ఆశ్రయించాడు.తనను ఏజెంట్లు మోసం చేశారని, మరోవైపు లోన్ యాప్ నిర్వాహకులు వేధింపులకు పాల్పడుతున్నారని కన్నీటి పర్యంతమయ్యాడు.ఇక విజయవాడలో జరిగిన కిడ్నీ రాకెట్ వ్యవహారంపై హెూం మంత్రి వంగలపూడి అనిత ఆగ్రహం వ్యక్తం చేశారు. గుంటూరు జిల్లా కలెక్టర్, ఎస్పీ , విజయవాడ సీపీలతో ఆమె ఫోన్లో మాట్లాడారు. ఇలాంటి ఘటనలపై తక్షణం స్పందించాలన్నారు.

## అధికారులకు హెూం మంత్రి అనిత ఆదేశం

డబ్బులు ఆశ చూపి వ్యక్తి కిడ్నీ కొట్టేసిన ఆసుపత్రి పై చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. కిడ్నీ రాకెట్ ను పట్టుకోవాలని ఆదేశించారు. పోలీసులు ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా గట్టి నిఘా పెట్టాలని సూచించారు. బాధిత ఆటోడ్రైవర్ ఫిర్యాదు పై హెూం మంత్రి ఆదేశాలతో పోలీసులు విచారణ చేపట్టారు. ఈ వ్యవహారంలో లోతుగా దర్యాప్తు చేస్తున్నారు.




Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)